క్లుప్తంగా

కుల వివక్షను సహించేది లేదు..

నేలకొండపల్లి: కుల వివక్షకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని నేలకొండపల్లి ఎంపీడీఓ కె.జమలారెడ్డి హెచ్చరించారు. మండలంలోని సదాశివాపురంలో ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం పౌరహక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుల వివక్ష చూపేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుల వివక్ష పోవాలంటే ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.జమలారెడ్డి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మాధవి, సర్పంచ్ యాతాకుల లక్ష్మి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మహేశ్ పాల్గొన్నారు.

పంటల బీమాకు సమగ్ర చట్టం చేయాలి


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: పంటల బీమాకు సమగ్ర చట్టం చేయాలని, రుణమాఫీ అమలుకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, కరెంట్ కోతలను నివారించాలని రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తుల్లూరి నాగేశ్వరరావు, బింగి రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం 31న ఖమ్మంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని బచ్చోడులో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి నివారణకు కృషి చేద్దాం..

కూసుమంచి: కుష్ఠు రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిశోర్ పిలుపునిచ్చారు. సోమవారం కూసుమంచిలో మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన కుష్ఠు వ్యాధి అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నా మోహన్‌రావు, సీహెచ్ఓ వలీయుద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

ఖమ్మంరూరల్: మండలంలోని పోలేపల్లి, గోళ్లపాడు ఉన్నత పాఠశాలలో పార్ట్‌టైం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పెద్దపల్లి రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆయన కుటుంబ స్థితిని తెలుసుకున్న తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు రామకృష్ణ కుటుంబానికి రూ.1.90 లక్షలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోడ్ మారేనా.. బియ్యం వచ్చేనా?

- బీసీ మహిళా కళాశాల వసతిగృహం-2కు రేషన్ కేటాయింపు నిల్
- ఆరు నెలలుగా చేబదుళ్లతోనే నెట్టుకొస్తున్న వైనం
- అయినా పట్టించుకోని ఉన్నతాధికారులు
- మిగతా హాస్టళ్లలో బియ్యం మిగులుపై అనుమానాలు



గతేడాది ఖమ్మంలో ప్రారంభించిన బీసీ పోస్ట్ మెట్రిక్ కళాశాల బాలికల వసతిగృహం-2

ఖమ్మంమయూరిసెంటర్: బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతిగృహాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వసతిగృహాల సంక్షేమ అధికారుల ఒత్తిడితో ఉన్నతాధికారులు ఇష్టానుసారంగా డిప్యూటేషన్లు వేస్తూ వచ్చారు. అంతేకాక వసతిగృహాలను సైతం వారికి అనువుగా ఉన్న చోట ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా కామేపల్లిలోని బీసీ ప్రీమెట్రిక్ వసతిగృహాన్ని అధికారులు గతేడాది పోస్ట్ మెట్రిక్ కళాశాల బాలికల వసతిగృహంగా అప్‌గ్రేడ్ చేస్తూ ఖమ్మానికి మార్చారు. గత ఏడాది ఆగస్టు నుంచి ఈ వసతిగృహంలో 92 మంది విద్యార్థినులు ఉంటుండగా.. స్థానిక అధికారులను కాదని ఇతర ప్రాంతాల్లో పనిచేసే అధికారిణిని ఇక్కడ డిప్యూటేషన్‌పై నియమించారు. ఇంతవరకు బాగానే ఉన్నా వసతిగృహానికి సంబంధించి డీడీ కోడ్ మాత్రం మార్చలేదు. దీంతో విద్యార్థులకు అవసరమైన బియ్యాన్ని సివిల్ సప్లయీస్ అధికారులు ఇవ్వకపోవడంతో పక్క వసతిగృహాలపై ఆధారపడాల్సి వస్తోంది. వసతిగృహాన్ని ఖమ్మానికి మార్చి ఏడాది పూర్తికాగా.. విద్యార్థులు ఆరు నెలలుగా ఉంటున్నా ఇప్పటి వరకు రేషన్ బియ్యం కేటాయించలేదు. వసతిగృహాన్ని ఓ ప్రాంతం నుంచి ఇంకోచోటకు మారిస్తే రెండు నెలల్లోనే డీడీ కోడ్, ఇతర అనుమతులు ఇవ్వాల్సి ఉన్నా అలా చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

రోజుకు 55 కేజీల బియ్యం అవసరం..

విద్యార్థులకు ఒక్కొకరికి రోజుకు 600 గ్రాముల బియ్యంను ప్రభుత్వం కేటాయించి సివిల్ సప్లయీస్ శాఖ ద్వారా మంజూరు చేస్తోంది. బీసీ కళాశాల మహిళా వసతిగృహం-2లో 92 మంది విద్యార్థినులు ఉంటున్నట్లు అధికారికంగా చెబుతున్నారు. వారికి ఉదయం అల్పాహారంగా వెజ్ బిర్యానీ, కిచిడీ, పులిహోర, టమాట రైస్‌తో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం వడ్డించాలి. దీంతో నెలకు 16.50 క్వింటాళ్ల బియ్యం అవసరమవుతుంది. కానీ కోడ్ మార్పు, ఇతర అనుమతులు రాకపోవడంతో అధికారులు ఇతర వసతిగృహాల నుంచి చేబదులుగా బియ్యం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

ఇన్ని నెలలు సాధ్యమేనా?

గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరంలోని సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలోనే పోస్ట్‌మెట్రిక్ కళాశాల బాలికల వసతిగృహం-2లో ఉన్న వారికి రేషన్ కేటాయింపులు లేకపోవడంతో పక్క హాస్టళ్ల నుంచి తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. అయితే, మిగతా హాస్టళ్లలోనూ విద్యార్థుల సంఖ్య అధికంగానే ఉన్నప్పుడు అంత బియ్యం అక్కడ ఎలా మిగులుతోందనే ప్రశ్న తలెత్తుతోంది. సదరు హాస్టళ్లలో విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టకపోతే తప్ప బియ్యం మిగలవని, ఈ విషయంలో ఉన్నతాధికారులు దృష్టి సారించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నారు.

రెండు మూడు రోజుల్లో బియ్యం వస్తాయి..

ప్రీమెట్రిక్ వసతిగృహాన్ని పోస్ట్ మెట్రిక్ వసతిగృహంగా అప్‌గ్రేడ్ చేసి ఖమ్మంలో ఏర్పాటు చేయగా, డీడీఓ కోడ్ మారలేదు. దీంతో రేషన్ కేటాయింపు జరగపోవడంతో ఇతర వసతిగృహాల నుంచి సర్దుబాటు చేస్తున్నాం. కోడ్ వచ్చాక మళ్లీ ఏ హాస్టల్ బియ్యంను వారికే ఇచ్చేస్తాం. ఈ హాస్టల్‌కు రెండు మూడు రోజుల్లో బియ్యం వస్తాయి.

–జి.జ్యోతి, బీసీ అభివృద్ధి అధికారి

అనాథల హక్కుల సాధనకు ఉద్యమిస్తాం

నేలకొండపల్లి: అనాథల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామని ఎంఎస్‌పీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంగూరి ఆనందరావు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన అనాథల అరిగోస మహాదీక్షకు సోమవారం మండలం నుంచి పలువురు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ అనాథల బాధ్యతలన్నీ తామే తీసుకుంటున్నామని ఇచ్చిన హామీని కేసీఆర్ విస్మరించారని ఆరోపించారు. పగిడికత్తుల ఈదయ్య, తోళ్ల వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, కె.రోశయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, తోళ్ల సురేశ్, రవీంద్రబాబు, శ్రీకాంత్, రాకేశ్, కల్యాణి, కోటమ్మ పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న తహసీల్దార్ శైలజ

ఖమ్మంమయూరిసెంటర్: పౌరులందరూ సమాజంలో తమకు ఉండే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల పేర్కొన్నారు. నగరంలోని బీకే బజార్‌లో ఎస్సీ కుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యాన సోమవారం పౌరహక్కులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా వారు మాట్లాడారు. ఎస్సీ వసతిగృహ సంక్షేమ అధికారి ఎస్.వెంకటరెడ్డి, ఎస్ఐ వెంకటేశ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలు రద్దు చేయాలని ధర్నా


ధర్నా చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

ఖమ్మంరూరల్: విద్యుత్ వినియోగదారులకు విధించిన ఏసీడీ చార్జీలు ఉపసంహరించుకోవాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని పల్లెగూడెం సబ్‌స్టేషన్ ఎదుట సోమవారనం చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలను అదనపు చార్జీల పేరుతో వేధించడం సరికాదన్నారు. అనంతరం ఏఈ రామారావుకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు గొర్రెపాటి రమేశ్, తోట జానకిరామయ్య, చిన్న అప్పారావు, మహంకాళి, ఉప్పలయ్య, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం: ఏసీడీ పేరుతో విద్యుత్ బిల్లులు పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో గొర్రెపాటి రమేశ్, అచ్చ ఉప్పలయ్య, నాగయ్య, గొర్రెపాటి వీరస్వామి, బ్రహ్మచారి, షబ్బీర్, శ్రీకాంత్, నగేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచిలో..

కూసుమంచి: విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం వేస్తున్న ఏసీడీ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కూసుమంచిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. ఇంతకుముందు డెవలప్‌మెంట్ చార్జీలు.. ఇప్పుడు ఏసీడీ చార్జీల పేరుతో వినియోగదారులను దోచుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో చెరకుపల్లి వీరయ్య, మాతంగి రామస్వామి, తాళ్లూరి మురళి, లక్ష్మయ్య, వెంకన్న, ఉప్పయ్య, రాంబాబు, వీరన్న, వెంకటేశ్వర్లు, వీరస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పదవుల నుంచి తొలగింపు

రఘునాథపాలెం: మండలానికి చెందిన బీఆర్ఎస్ నేతలు ఇద్దరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో వారిని పార్టీ పదవుల నుంచి తొలగించినట్లు మండల అధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధరావత్ రామ్మూర్తి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్కే ఆరిఫ్‌ను పార్టీ పదవుల నుంచి తొలగిస్తూ మండల పార్టీ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.

ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: సమస్యల సాధన కోసం గురువారం తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యాన చేపట్టే చలో కలెక్టరేట్‌కు భవన నిర్మాణ కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జి.రామయ్య పిలుపునిచ్చారు. ఖమ్మం బైపాస్‌రోడ్డులో సోమవారం నిర్వహించిన ప్రచారసభలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న, నాయకులు గుగులోత్ పటేల్, వెంకట్రావు, నరేశ్, లక్ష్మయ్య, రాజా, రాము తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుకు సేవారత్న పురస్కారం


పురస్కారం అందుకుంటున్న నాగరాజు

ఖమ్మంగాంధీచౌక్: చిత్రరంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విశిష్ట సేవలందిస్తున్న ఖమ్మానికి చెందిన తురక నాగరాజుకు ఉత్తమ సేవారత్న పురస్కారం లభించింది. సిద్దిపేట యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వార్యన హుస్నాబాద్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయనకు పురస్కారం అందజేశారు. కాగా, ఆయనను ఖమ్మంలో సోమవారం వివిధ సంఘాల బాధ్యులు జ్ఞానసుందరి, హైమావతి, నాగమణి, పిట్టల నాగేశ్వరరావు అభినందించారు.

బస్‌పాస్‌లు పంపిణీ

ఖమ్మంరూరల్: మండలంలోని తల్లంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దివ్యాంగులకు సోమవారం ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆర్టీసీ తరఫున రాయితీతో బస్‌పాస్‌లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఘనంగా కుంకుమ పూజ

ఖమ్మంరూరల్: మండలంలోని కొండాపురం క్రాస్‌రోడ్ వద్ద ఆంజనేయస్వామి, విఘ్నేశ్వర స్వామి, సాయిబాబా, వెంకటేశ్వరాస్వామి ఆలయాల ప్రాంగణంలో సోమవారం ఘనంగా సామూహిక కుంకుమపూజ నిర్వహించారు. ఎంపీపీ బెల్లం ఉమ దంపతులు నిర్మించిన ఈ ఆలయాల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొని పూజలు చేశారు. నూతనంగా నిర్మించిన గ్రామ దేవతల ఆలయాల్లో ఫిబ్రవరి 1న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు భక్తులు, నిర్మాణ కమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


సహకారనగర్: విద్యార్థులను అభినందిస్తున్న రెజొనెన్స్ ఎస్‌వీఎం డైరెక్టర్ నాగేంద్రకుమార్



ఖమ్మంస్పోర్ట్స్: విద్యార్థులను అభినందిస్తున్న 'శ్రీచైతన్య' ఉపాధ్యాయులు

ఖమ్మంసహకారనగర్: జాతీయస్థాయి కరాటే పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని రెజొనెన్స్ ఎస్‌వీఎం పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వీ నాగేంద్రకుమార్, నీలిమ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించిన వారు మాట్లాడారు. నగరంలోని వర్తక సంఘం భవనంలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో నందిత, వాసవి, ధ్రువపాలు, శ్రీనివాసులు బంగారు పతకాలు సాధించగా, ఎస్.పార్థు, సీహెచ్ పార్థు, కార్తికేయ, మోక్షిత, వీక్షిత, ధీరజ్, యశ్విత, షాలిని, కృష్ణసాయి, అక్షిత్‌రెడ్డి, జ్యోతి స్వరూప్ వెండి, రజత పతకాలు సాధించారని వెల్లడించారు. ప్రిన్సిపాల్ ఎం.ప్రసాద్, పాల్గొన్నారు.

షైన్ ఇండియా విద్యార్థులు..

ఖమ్మం వర్తక సంఘం భవనంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో తమ విద్యార్థులు సత్తా చూపించారని షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్‌కుమార్, కరస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి తెలిపారు. బంగారు పతకాలు సాధించిన శ్రీలలిత, ఎండీ ఉమైద్, ఎం.లిఖిత, ఎం.ఉమేశ్ చంద్రను సోమవారం వారు పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు.

శ్రీచైతన్య ప్రతిభ

ఖమ్మంస్పోర్ట్స్: జాతీయస్థాయి కరాటే పోటీల్లో మామిళ్లగూడెంలోని శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎస్.ధాత్రి, కొప్పురావూరి నాగనిత్య, కార్తీక్ బంగారు పతకాలు సాధించారని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. విద్యార్థులను చైర్మన్‌తోపాటు డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ నీరజ, ఝాన్సీ, గీత, ఆరీఫ్ అభినందించారు.

గాంధీనగర్ పాఠశాల అభివృద్ధికి విరాళం

ఖమ్మంసహకారనగర్: నగరంలోని గాంధీనగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల అభివృద్ధికి సిద్ధారెడ్డి కళాశాల పూర్వ విద్యార్థులు విరాళం అందజేశారు. గాంధీవర్ధంతి సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధారెడ్డి కళాశాల పూర్వ విద్యార్థి, సంఘం చైర్మన్ ఎం.నిరంజన్ రెడ్డితో పాటు పూర్వ విద్యార్థులు రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు, గాంధీనగర్ పాఠశాల పూర్వ హెచ్‌ఎం తాళ్లూరి వేణు, వీవీ లక్ష్మీనారాయణ రూ.25 వేల నగదు అందజేశారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న గీతా వెంకన్న, పాఠశాల హెచ్‌ఎం రుక్మాంధరావును సన్మానించారు. రిటైర్డ్ తహసీల్దార్ శివాజీ, వీరబాబు, బండ్లముడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన యూనివర్సిటీని ఏర్పాటు చేయడమే కాక రానున్న బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్‌లో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే యూనివర్సిటీ ఏర్పాటు చేయడమే కాక ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. నాయకులు సతీశ్, కరుణ్, సాయి, గణేశ్, శివ, రవితేజ పాల్గొన్నారు.

హైదరాబాద్ కేంద్రంగా ఉద్యమం


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారావు

ఖమ్మంమామిళ్లగూడెం: బహుజన న్యాయవాదులపై జరిగిన దాడిని నిరసిస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో హైదరాబాద్ కేంద్రంగా ఉద్యమం చేపట్టనున్నట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు తెలిపారు. నగరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులపై దాడి చేసిన వారిపై ఇంత వరకు చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్‌తో పాటు హోంమంత్రి, మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్, లోకాయుక్త కమిషన్‌ను కలవాలని తీర్మానించారు. గుంతేటి వీరభద్రం, వెంకటరమణ, భద్రూనాయక్, చిట్టిమల్లు, సంజీవరావు, బాబు, మస్తాన్, గోపి పాల్గొన్నారు.

ఇంటింటికీ రాహుల్‌గాంధీ సందేశం పంపాలి


నేలకొండపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేలకొండపల్లి: భారత్ జోడోయాత్ర సందర్భంగా ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ పంపించిన సందేశాన్ని ప్రతీ ఇంటికి వెళ్లి వినిపించాలని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సూచించారు. యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో పార్టీ పతాకాన్ని ఎగురవేసి కేక్ కట్ చేయడంతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చేనెల 6 నుంచి రెండు నెలల పాటు ప్రతీ ఇంటికి వెళ్లి రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. అనంతరం జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యాన గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రేగూరి వాసవితో పాటు నాయకులు బచ్చలకూరి నాగరాజు, కుక్కల హన్మంతరావు, యడవల్లి నాగరాజు, బోయిన వేణు, దోసపాటి శేఖర్, రవి, జానయ్య, సైదులు, సుధాకర్, ఏడుకొండలు, అప్పారావు, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్, బాలాజీ, సురేశ్, ముత్తయ్య, సాయి, ఉదయ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఏర్పాటు

కామేపల్లి(కారేపల్లి): ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర ముగింపు సందర్భంగా కామేపల్లి మండలంలోని లింగాల సెంటర్‌లో మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహం వద్ద శిలాఫలకాన్ని ఏర్పాటుచేశారు. ఈ శిలాఫలకాన్ని కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. నాయకులు, ప్రజాప్రతినిధులు దమ్మాలపాటి సత్యనారాయణ, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్, మాదినేని రమేష్, దేవండ్ల రామకృష్ణ, చల్ల మల్లయ్య, వరికొల్లు సైదులు, కిన్నెర నాగయ్య, ధరావత్ బాలు, భూక్యా శ్రీరాం, భూక్యా లాలు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సిరిపురపు రవి, అంబడిపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు

కూసుమంచి: భారత్ జోడోయాత్ర ముగింపు సందర్భంగా సోమవారం కూసుమంచిలోని శివాలయంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మ గాంధీకి నివాళులర్పించారు. హఫీజుద్దీన్, మంకెన వాసు, దాసోజు వెంకన్న, బాసూనాయక్, వీరన్న, కిరణ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళులు


ఖమ్మంవ్యవసాయం: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చాంబర్ ప్రతినిధులు


కామేపల్లి (కారేపల్లి: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రవీణ్‌నాయక్

మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా పలు వర్గాల వారు ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

వర్తక సంఘం భవనంలో..

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని వర్తక సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు చిన్ని కృష్ణారావుతో పాటు సోమా నర్సింహారావు, మన్నం కృష్ణ, తల్లాడ రమేశ్, పాయల నాగేశ్వరరావు, యర్లపల్లి సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో...

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోటు ప్రసాద్, బాగం హేమంతరావు, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మిడికంటి చినవెంకటరెడ్డి, మేకల శ్రీనివాసరావు, గాదె లక్ష్మీనారాయణ, పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లిలో..

కామేపల్లి(కారేపల్లి): మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ బాణోతు వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ లింగాల గ్రామంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దమ్మాలపాటి సత్యనారాయణ, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి పాఠశాలలో..

ఖమ్మంసహకారనగర్: నగరంలోని త్రివేణి పాఠశాలలో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెంలో గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, గోళ్ల లింగయ్య, షేక్ కరీం, ఊడుగు ఉపేందర్, గుంతేటి వెంకటేశ్వర్లు, కిరణ్, ఉపేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో..

ఖమ్మంమామిళ్లగూడెం: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం సాయిగణేశ్ నగరంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తేలుకుంట్ల ఓంకార్, రాయపుడి ఫణిరాజ్‌కుమార్, బి.విశ్వనాథం, ధనుంజయ, దేవకి శ్రీనివాస్, శ్రీరాం ప్రభాకరశాస్త్రి, వల్లాల యుగంధర్, కొడుమూరి భద్రయ్య, అతిమాముల శ్రీనివాస్, కందిబండ్ల భిక్షమయ్య పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పఠాన్
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	పఠాన్
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	హంట్

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	40	చుక్కకూర	2
బోడ కాకర	80		10
బీర	50	తోటకూర	2
దొండ	28		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	56		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	5
క్యాబేజీ	14		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	64	పుదీన	1
క్యారెట్	26		20
బీన్స్	46	-ఖమ్మం వ్యవసాయం	